## మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ రాజీనామా




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## చిల్కూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 332 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 26 నవంబర్ 2024

# హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్



**హైదరాబాద్,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్న లిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూ ములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

# ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

● కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం ● మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి ● రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు ● సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం ● పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ




# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

- ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం
- ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా
- విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన



**హైదరాబాద్,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో

వివరాలు 2లో

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

● మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు ● రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు ● బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.? ● మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం



**మహబూబాబాద్,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో

వివరాలు 2లో

# సంభాల్ కాల్పులపై అత్యంత దురదృష్టకరం

## - రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై స్పందించిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంభాల్ కాల్పుల ఘటనపై సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సంభాల్ కాల్పుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని అన్నారు. హింస , కాల్పుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి అని రాహుల్ అన్నారు. “అన్ని పార్టీల మాట

వివరాలు 2లో




# కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

## కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత

# రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

● రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు ● సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం ● ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి ● ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి




# ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్



**హైదరాబాద్,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహిస్తామని ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 29 నవంబర్, 2009న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే అన్నారు. తెలంగాణ ఉద్యమ గతిని దీక్షా దివస్ మార్చేసింది. తెలంగాణ సమాజం యావత్తు కేసీఆర్ వెంట నిలవడంతో..కేంద్రం మెడలు వంచి చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దీక్షా దీవస్ స్ఫూర్తిని, అమరుల త్యాగాలని, జ్ఞాపకాలను, పోరాటాలను గుర్తించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ఆదేశాల మేరకు ప్రపంచ దేశాలలో దీక్ష దివస్‌ని జరపాలని మహేష్ బిగాల పిలుపునిచ్చారు. అలాగే ఈరోజు హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా మహేష్ బిగాల కలిశారు. రాబోయే రోజుల్లో పార్టీ పరంగా బలోపేతం చేయడం, వివిధ విషయాలపై చర్చించారు.

## మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ రాజీనామా



ముంబై,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్): ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర కాంగ్రెస్‌లో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ తన పదవికి రాజీనామా చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.రాజీనామా పత్రాన్ని హైకమాండ్‌కు పంపారు. కాగా శని వారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 288 స్థానాలకు గానూ ఏకంగా.. 233 స్థానాల్లో జయభేరి మోగించింది. ప్రతి పక్ష మహావికాస్ అఘాడీ కూటమి కేవలం 51 చోట్ల మాత్రమే విజ యం సాధించింది. ఇక కూటమిలో భాగంగా 101 స్థానా ల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 స్థానాల్లో మాత్రమే గెలు పొం దింది. 2021లో నానా పటోల్ మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్య క్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ 17 స్థానా ల్లో పోటీ చేసి ఏకంగా 13 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే.

## సంభాల్ కాల్పులపై అత్యంత దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

వినకుండా పరిపాలన యొక్క అసంబద్ధమైన చర్య పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ ఘటనచాలా మంది మరణానికి దారితీసింది. దీనికి బిజెపి ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహిస్తుంది" అని రాహుల్ గాంధీ అన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ నేత కోరారు. హిందూ-ముస్లిం వర్గాల మధ్య చీలికలు, వివక్ష సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని వినియోగించుకోవడం రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ప్రయోజనం కలిగించదని, వీలైనంత త్వరగా ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నాను. "శాంతి మరియు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవడమే నా విజ్ఞప్తి. భారతదేశం ఐక్యత మరియు రాజ్యాంగం యొక్క మార్గంలో ముందుకు సాగేలా చూసేందుకు మనమందరం కలిసి చేరాలి, మతతత్వం మరియు ద్వేషం కాదు " అన్నారాయన. ఆదివారం సంభాల్‌లో జామా మసీదు సర్వేను వ్యతిరేకిస్తున్న ఆందోళనకారులు భద్రతా బలగాలతో ఘర్షణకు దిగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందారు మరియు 20 మంది పోలీసు సిబ్బందితో సహా అనేక మంది గాయపడ్డారు, నిరసనకారులు వాహనాలను తగులబెట్టారు మరియు పోలీసులపై రాళ్ళు విసిరారు. వారు టియర్ గ్యాస్ మరియు లాఠీ ఛార్జీలతో ప్రతిస్పందించారు. మసీదు గతంలో దేవాలయంగా ఉందని ఆరోపిస్తూ సీనియర్ న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వే ప్రారంభమైంది.

## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

### కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్): కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నిజామాబాద్ జిల్లాలో దారుణం

### ఏడాదిన్నర కూతురితో చెరువులో దూకిన తండ్రి

నిజామాబాద్, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్): నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి, కూతురు చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్తాపం చెందిన రఘుపతి నిజామాబాద్ శివారులోని న్యాల్ మాసాని చెరువులో కూతురితో కలిసి చెరు వులో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచా ్మిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహకారంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

**కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం**
**మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి**
**రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు**
**సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం**
**పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్ధంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని



ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు.మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

## స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

(మొదటి పేజీ తరువాయి)

వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

(మొదటి పేజీ తరువాయి)

ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.**తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం...** ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజ కవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.**ఫార్మా విలేజ్ ఎవరి కోసం.....** ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

- రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి




హైదరాబాద్,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్): తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చ నట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

• కరీంనగర్ నుండి వేములవాడకు మహాసంకల్ప పాదయాత్రను విజయవంతం చేయాలి • ఉద్యమకారుల ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి గాదె రాజు



**నర్సంపేట,నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,జ్యోతి రెడ్డి,నందగిరి రజినీకాంత్ ల పిలుపు మేరకు 27-28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ మహాసంకల్ప పాదయాత్ర ను విజయవంతం చేయాలని గాదె రాజు అన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి గాదె రాజు మాట్లాడుతూ 27,28 వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకా రులందరూ తప్పకహాజరు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మ్యానిపి స్టోలోపెట్టిన హామలను నెరవేర్చాలని అన్నారు.జార్కండ్ తరహాలో ఉద్యమ కారులకు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటిస్థలాన్ని ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతి ఒక్క ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంతుల వెంకటేశ్వర్లు సతీష్ ,లక్ష్మీయ్య, షేక్ జాఫర్ ,కుసుమ శ్రీనివాస్ , వేల్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి.!

• రాత పరీక్ష లేకుండ రెగ్యులర్ చేయాలని డిమాండ్



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):**వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం,ఈ.సీ.ఎ ఎన్. ఎం, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎం, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎం, హెచ్.ఆర్డి ఏఎన్ఎం లు, అన్ని రకాల ఏ.ఎన్.ఎం లను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున హనుమకొండ, వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయాల ముందు "ధర్నాలు" చేసి హనుమకొండ, వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్, నాయకులు జే. సుధాకర్ తెలిపారు. వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న యాద నాయక్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తేది:02-09-2023న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని, ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండ రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యామేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగాకాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే ఈ కమిటీని ఏఎన్ఎం లతో సమావేశపరిచి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని,సర్వీస్ వెయిటేజీ 50 మార్కులకు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్ల సంఖ్యను పెంచాలని,ఎక్స్ గ్రేషియా,ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామని,మా న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల దశలవారీ ఆందోళన పోరాటాలు చేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జే సుధాకర్, సుజాత, సరోజ, చంద్రకళ, ప్రభావతి, సాంబలక్ష్మి, మంజుల,పుష్పలత,విజయ పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



**చిట్యాల నవంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని విద్యాశాఖ అధికారి ఎంఈఓ కోడేపాక రఘుపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని విద్యార్థుల యొక్క హాజరు రిజిస్టర్, మరియు సిబ్బంది రిజిస్టర్, ను క్లుప్తంగా పరిశీలించారు. అలాగే స్టాక్ రిజిస్టర్ నిల్వ, మిగులు, గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆహారంలో నాణ్యతను తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య వివరాలు హెల్త్ చెకప్ అంశాలపై అడిగి తెలుసుకుని విద్యార్థులతో నేలపై కూర్చొని మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత. మీనా. వంట సిబ్బంది సీఆర్పీ రాజు తదితరులు ఉన్నారు.



# కుంగ్ ఫూలో ప్రతిభ కనబరిచిన సెయింట్ ఆంటోనీ హైస్కూల్ విద్యార్థులు



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** సెయింట్ అంతోని హైస్కూల్ విద్యార్థులు, కుంగ్ ఫూలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, బహుమతులు గెలుచుకున్నారు. తొమ్మిదవ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ మార్షల్ ఆర్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం కాజిపేట్ న్యూ పారడైజ్ ఫంక్షన్ హాల్‌లో కరాటే గ్రాండ్ మాస్టర్ ధనరాజ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ధర్మసాగర్ సెయింట్ అంతోని హైస్కూల్ విద్యార్థులు, కుంగ్ ఫూ కరాటే లో ప్రతిభ కనబరిచరు చదువుతోపాటు క్రీడలలో కూడా. తమ అత్యుత్తమ ప్రతిభ కనబరచి, అండర్ 14 స్పారింగ్ విభాగంలో ఆర్ సందీప్ ఈ కౌశిక్ గోల్డ్ మెడల్, జి. ఈశ్వర్, ఈ. అభినవ్ సిల్వర్ మెడల్, ఈ సుమిత్ బ్రాంచ్ మెడల్ సాధించారు. సెయింట్ అంతోని హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ దామెర మేరీ ఆధ్వర్యంలో విద్యార్థులు కుంగ్ ఫూ లో శిక్షణ పొందడం జరిగింది. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను కోచ్ దామెర మేరి నీ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలి

• భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించాలి • ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలి • చిల్పూర్ ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మ కర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ధర్మ కర్తల కమిటీ చైర్మన్, సభ్యులతో ఆలయ ఈవో, ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మరియు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. రామణీయమైన ప్రకృతి ఒడిలో కొలువుదీరిన శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ప్రశాస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని అన్నారు. నూతన కమిటీ దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని గొప్ప ఆలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పవిత్రతను కాపాడాలని, ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా నిర్వహించిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

• ప్రముఖులందరూ కార్యక్రమానికి హాజరయ్యారు



**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం పాలకుర్తి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవా మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన లావుడ్య మంజుల భాస్కర్, వైస్ చైర్మన్ అనుమూల మల్లారెడ్డి, మరియు మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపిన.. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డా, రామచంద్రు నాయక్ , తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .పాలకుర్తి మండల కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి గిరిజన సాంప్రదాయాలతో నృత్యాలు చేసినా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ప్రభుత్వ విప్ డా, రామచంద్రు నాయక్ .ఈ సందర్భంగా పాలకుర్తి ఎంఎమ్మెల్యే ప్రసంగిస్తూపార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తింపు ఉంటుంది అని, నూతనంగా నియమితులైన సభ్యుల%శీ%దరికి శుభాకాంక్షలు తెలిపారు. కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు.



మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ అనీ రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధు సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది, కొడకండ్ల వ్యవసాయ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదితున్నానని తెలిపారు.బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్ర%శీ% ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుధని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్, డా, లక్ష్మి నారాయణ , నియోజకవర్గ నాయకులు, బ్లాక్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విక్రమ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెస్టారెంట్ యజమాని విక్రమ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రుచికరమైన భోజనాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ్ కమిటీ ఎన్నిక



**టేకుమట్ల, నవంబర్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు పోతనవేన అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల నూతన యాదవ సంఘం అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరిగింది. టేకుమట్ల మండల యాదవ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు :- మాధం కొమురయ్య యాదవ్ఉపాధ్యక్షులు:-తొడేటి కుమార్,దాసరి కుమారస్వామిప్రధాన కార్యదర్శి :-కుర్రే మల్లయ్య,అమ్ముల కుమార్ కార్యదర్శి :- మద్దెల కుమార్,బూర్గుల లక్ష్మయ్య కోశాధికారి :- ఎడ్ల రమేష్సంయుక్త కర్యాధర్శి:- అరేపల్లి తిరుపతిముఖ్య సలహాదారులు :- బండారి చేరాలు, నూనెటి రాజు సభ్యులు:-పాక చేరాలు,నానవేని కిరణ్,గాజు కుమార్, మూడెత్తుల సదయ్య,గజ్జి రమేష్,బండి సాంబమూర్తి,బండి రమేష్,చిన్నల మల్లయ్య,నేతుల అయిలయ్య, ఈరవేణి కుమార స్వామిను ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికలలో టేకుమట్లలో గల అన్ని గ్రామాల యాదవ సోదరులు పాల్గొనడం జరింది.

# ఉద్యోగం వచ్చి నెల జీతం అందుకునే లోపే అనంత లోకాలకు...

- విధులకు హజరవుతూ మార్గ మధ్యలో మృత్యువాత





**బయ్యారం,గార్ల నవంబర్ 25 (పిసిడబ్ల్యు న్యూస్):** మండలంలో కొత్తపేట గ్రామానికి చెందిన సంద్ర ఉపేందర్ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ మధ్య పడిన డీఎస్సీ ఉపాధ్యాయ పోస్ట్ నియామకాల్లో ఎస్ జి టి ఉపాధ్యాయునిగా నియామకయ్యారు. విధులకు హాజరయ్యే క్రమంలో గంగారం మడేగూడెం మార్గం మధ్యలో ద్విచక్ర వాహనంనకు వెనుక నుండి లారీ ఢికొనడంతో టూ వీలర్ నడుపుతూ అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. ఉద్యోగ సంభరం లేకుండానే వారింట్లో విశాధచ్చాయలు అలుముకున్నాయి, మృతుని పార్థివ దేహాని సొంత గ్రామం కొత్తపేట కి బంధువులు తరలించారు. మృతుని పార్థీవ దేహానికీ ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడు సంద్ర ఉపేందర్ కు శాంతి చేకూరాలని ఆశిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కీర్తిశేషులు తూమ్ మల్లారెడ్డి జ్ఞాపకార్థం గోశాలకు విరాళంగా ఇచ్చిన గడ్డి కట్టలు



**గంగాధర, నవంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఈరోజు వేములవాడలోని గోశాలకి కీ.శే లు తూము మల్లారెడ్డి గారి జ్ఞాపకార్థం గోషలలోని ఆవులకు గడ్డి కట్టలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూము రాజ్, పేరుక మహేష్, వేముల కిషోర్, తూము కర్ణకార్, వినయ్ పాల్గొనడం జరిగింది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధరలో మండల స్థాయి TED-Ed సెలక్షన్స్




**గంగాధర, నవంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర లో పారమిత హై స్కూల్ కరీంనగర్ గారి సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధరలో మండల స్థాయి TED-Ed సెలక్షన్స్ నిర్వహించబడినవి. ఈ కార్యక్రమం, మండల విద్యాధికారి శ్రీ ఏనుగు ప్రభాకర్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు G. అనిత కుమారి గార్ల ఆధ్వర్యంలో పారమిత హై స్కూల్ ఉపాధ్యాయులు శ్రీమతి సునందకుమారి పాత్రో, విజయన్ స్వాతి గార్లు మెంటర్లు గా, విద్యార్థినిలు M. కౌశిక రెడ్డి మరియు లైబా రెహనాలు మోడల్ విద్యార్థులు గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధర, మోడల్ స్కూల్ గంగాధర మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్శకుర్తి పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 105 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



**మానకొండూర్, నవంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):** ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో సోమవారం తిమ్మాపూర్ మండలానికి చెందిన 105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతోపాటు 20 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, ఉప తహసీల్దార్ కె.లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలను అందిస్తోందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులకే నేరుగా చెక్కులు అందజేస్తున్నామని, నియోజకవర్గంలో ఎక్కువ మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం సత్వరం అందించే విధంగా కృషి చేస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 24.85 లక్షల రూపాయల ఆర్థిక సహాయ మొత్తాలను చెక్కుల రూపంలో అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధిలోకి రావాలని రమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా పార్టీ కార్యాలయ ఇంచార్జ్ గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు బందారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, రెడ్డిగాని రాజు, గుంటి మల్లేశం, రాములు యాదవ్, దివాకర్, ప్రభాకర్, ఆశిక్ పాషా, బుడిగె సంపత్, వంగల కిషన్ రెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, కుమార్, కొత్తపల్లి రాయమల్లు, గోదారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కొరకు పోరాటం చేయాలి: మహంకాళి మనోహర్ మాదిగ పిలుపు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పిసిడబ్ల్యు న్యూస్):** ఎస్సీ వర్గీకరణ ను తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ అమలు చేస్తానని, మాదిగల కు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి, మాలలకు మాదిగలకు ద్రోహం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావలసిందిగా.... మహాత్మానగర్ ఎమర్పీస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహంకాళి మనోహర్ అన్నారు ఈరోజు తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది మహాత్మ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా మహంకాళి మనోహర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కన్నం మహేష్ మాదిగ, ఉపాధ్యక్షులు కొండ్ర దిలీప్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా భామండ్ల శ్రీనివాస్ మాదిగ, కార్యదర్శిలు గాకన్నం చందు మాదిగ,రామంచ సాయికుమార్ మాదిగ, సంయుక్తకార్యదర్శిగా భామండ్ల వివేక్, ప్రచార కార్యదర్శిగా మహంకాళి శ్రీకాంత్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా కన్నం మహేందర్ మాదిగ, **కార్యవర్గ సభ్యులు:** కన్నం శివాజీ మాదిగ, కన్నం అనిల్ మాదిగ,కన్నం మారుతి మాదిగ,ఈ కార్యక్రమంలో అల్వాల సంపత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కన్నం నరసన్న మాదిగ అల్వాల అనిల్ మాదిగ, దావ అనిల్ బాబు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మొదలైన వారు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లోని పూలే మైదానంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి వినతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని జ్యోతిబా పూలే మైదానంలో జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మరియు యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మంత్రి గారితో మాట్లాడుతూ అప్పటి ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ గారు కరీంనగర్ లోని సర్కస్ మైదానాన్ని సుందరీకరించి జ్యోతిబా పూలే మైదానంగా నామకరణం చేసినారు. ఆ మైదానంలో జ్యోతిబా పూలే పుణ్య దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయిస్తానని మాట ఇచ్చారు కానీ వారి పదవీ కాలం ముగిసి పోయి మీరు ఎంపీగా ప్రస్తుతం మంత్రిగా ఉన్నారు. ఇప్పటికైనా మీరు చొరువ చూపి ఆ పుణ్య దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కరీంనగర్ పట్టణంలో అన్ని బీసీ కులాలకు ఒకే వేదికలాగా బీసీ సంక్షేమ భవన్ కు భూమి కేటాంచి నిర్మాణం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కాసరాజు , కొట్టే శివ తోపాటు బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ ధృవపత్రాలు సృష్టించి అక్రమంగా భూమిని ఆక్రమించిన ఘటనలో నలుగురు పై కేసు నమోదు...

- ముగ్గురు అరెస్ట్ కాగా ఒకరు పరారీలో ఉన్నారు



**కరీంనగర్, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ఫతేపురకు చెందిన షేక్ అబూబకర్ 1992 సంవత్సరంలో రేకుర్తి శివారులోని సర్వే నంబర్ 79/2 లో గల 8.12 ఎకరాల భూమిని సాలెహ్ బి నుండి కొనుగోలు చేసానని, అట్టి భూమి ని 1996 లో వెంచర్ గా మార్చి పలువురికి విక్రయించానని బాధితుడు తెలిపాడు. అయితే అందులో గల ప్లాట్ నెంబర్ 311 గా గల 200 గజాల స్థలాన్ని 1996 లో గొర్ల లక్ష్మి కి , ఆమె ఆ స్థలాన్ని 2010 లో మేడి శెట్టి లచ్చయ్య కు , మేడిశెట్టి లచ్చయ్య అతని అవసరాల నిమిత్తం 2011 లో గుర్రం బాలనరేంధేర్ కు విక్రయించాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడు. ఇదిలా ఉండగా ఇట్టి ప్లాట్ నెంబర్ 311 పక్కనే గల 312, 313 ప్లాట్లు గా గల 400 గజాల స్థలం యజమాని అయిన షేక్ అబూబకర్ ఎవరికీ విక్రయించకుండా తన పేరునే వుంచుకున్నాడని తెలిపాడు. ఇట్టి 400 గజాల స్థలాన్ని కాజేయాలనే దురుద్దేశంతో తన స్థలానికి పక్క ప్లాట్ యజమాని గా వున్న గుర్రం బాలనరేందర్ (37) , గుర్రం రాజయ్య , ఉప్పు శ్రీనివాస్ , చీటీ ఉపేందర్ రావు లు పథకం ప్రకారం రేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి తప్పుడు ఇంటి నెంబర్ సృష్టించి దాని ద్వారా 2022 లో గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి గిఫ్ట్ డీడ్ ద్వారా రెజిస్ట్రేషన్ చేయించుకున్నారని , తర్వాత సప్లిమెంట్ డీడ్ ద్వారా 312, 313 ప్లాట్లను రిజిస్టర్ ఆఫీస్ నందు నమోదు చేపించి 312 ప్లాట్ ను చీటీ ఉపేందర్ రావు పేరున , 313 ప్లాట్ ను ఉప్పు శ్రీనివాస్ పేరున మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి భూమి కొరకు వస్తే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అసలు యజమాని అయిన షేక్ అబూబకర్ కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణలో బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు నిజమేనని తేలినందున నలుగురు నిందితులపై కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 420, 467, 468, 471, 120–B, 506 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు. **నిందితుల వివరాలు:** 1. కరీంనగర్ విద్యానగర్ , వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 2 కి చెందిన (A 1) గుర్రం బాలనరేందర్ (37),2. కరీంనగర్ విద్యానగర్ కి చెందిన (A 3) ఉప్పు శ్రీనివాస్ (47)3. కరీంనగర్ మెహర్ నగర్ కి చెందిన (A 4) చీటీ ఉపేందర్ రావు (38) లు అరెస్ట్ కాబడి రిమాండ్ కాగా 4. (A 2) గుర్రం రాజయ్య పరారీలో వున్నాడు.

# అవినీతి చేప వలలో చిక్కింది



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** అవినీతికి పాల్పడిన అధికారులు ఏ సీ బి దాడుల లో చిక్కుతున్నారు వివరాలలోకి వెళ్తే సోమవారం రోజున పెద్దపల్లి లో ఎస్ ఆర్ ఎస్ పీ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నరసింగరావు ను ఏసీబి అధికారులు పట్టుకున్నారు ఒక వ్యక్తి నుంచి రూ 20,000లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకున్నారు, ఒక బిల్లు విషయంలో ఏఈ కాంట్రాక్టర్ కు లంచం ఇవ్వాలని కోరారు దీనితో ఆ కాంట్రాక్టర్ ఏసీబి అధికారులను ఆశ్రయించారు కాంట్రాక్టర్ రోడ్డు పక్కనే రూ 20, 000 ఏఈ కి ఇస్తుండగా అక్కడే మాటువేసి వున్న ఏసీబి డీఎస్పి రమణ మూర్తి ఆద్వర్యంలో సిబ్బంది పట్టుకొని నీటి పారుదల శాఖ ఈ ఈ ఆఫీసు కు తీసుక వచ్చి విచారిస్తూ రికార్డులను పరిశిలుస్తున్నారు.

# ఇచ్చిన మాట చేసిన వాగ్దానాలను అమలు చేయడం కాంగ్రెస్ చిత్త శుద్ధికి నిదర్శనం

- కాంగ్రెస్ ఏడాది ప్రజాపాలనపై సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారు
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాపాలు.. తెలంగాణ ప్రజలకు శాపంగా మారాయి
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ధృతరాష్ట్ర, అవినీతి, అక్రమ పాలన అంతమొందించి, కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయన్న సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని 51వ డివిజన్ లోని మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ధన్నా సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా సంబరాలకు ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే.. సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని, ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ పాపాలు తెలంగాణ ప్రజలకు శాపాలుగా మారాయని ఆరోపించారు. బిఆర్ఎస్ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి అందిస్తుందన్నారు. నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ.. వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీసి రాబోయే 15 రోజులపాటు సంబరాలను నిర్వహిస్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు బేషుగ్గా అందుతున్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్,రాజా గౌడ్, పోరండ్ల రమేష్,తమ్మిడి ఏజ్రా, మాసూమ్ ఖాన్,బషీర్, సత్యనారాయణ రెడ్డి, కిరణ్ రెడ్డి ,ఖలీల్,భారీ, కీర్తి కుమార్,రజిత రెడ్డి, ముల్కలా కవిత, ఊరడి లత,జ్యోతి రెడ్డి,షబానా.

# బిజేపి సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్

- టార్గెట్‌ను మించి సభ్యత్వాన్ని పూర్తి
- కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెప్పిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా క్రియాశీల సభ్యత్వం తీసుకున్న బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యు న్యూస్):** భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచింది. పార్టీ నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యులను నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 37 లక్షల 67 వేల సభ్యత్వాన్ని నమోదు చేయించాలని లక్ష్యం విధించగా, నేటి వరకు దాదాపు 30 లక్షల సభ్యత్వం నమోదు చేశారు. అనుకున్న లక్ష్యంలో 75 శాతానికి చేరుకోవడం గమనార్హం. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచింది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 2 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేయడం విశేషం. సభ్యత్వ నమోదులో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అట్టడుగున ఉన్నాయి. ఆయా జిల్లాల్లో 20 వేలలోపే సభ్యత్వం నమోదైంది. అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 61 వేల మంది సభ్యులను చేర్పించాలని లక్ష్యం విధించగా, 70 వేలకుపైగా సభ్యులను నమోదు చేయించడం విశేషం. పార్లమెంట్ నియోజకవర్గం వారీగా పరిశీలిస్తే...ఇచ్చిన టార్గెట్ ను అధిగమించిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో కరీంనగర్ అగ్రభాగాన నిలిచింది. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేశారు. కరీంనగర్, హుస్నాబాద్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వాన్ని నమోదు చేయడం గమనార్హం. సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు జిల్లా పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈరోజు ఉదయం పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బండి సంజయ్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బండి సంజయ్ క్రియాశీల సభ్యత్వాన్ని తీసుకున్నారు. సభ్యత్వ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అట్లాగే అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్, పార్లమెంట్ వారీగా చూస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం సైతం నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వ నమోదు చేయడం హర్షణీయమన్నారు. “కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. వాళ్ల క్రుషి ఫలితంగానే సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ గా నిలిచాం. నా తరపున పార్లమెంట్ నియోజకవర్గంలోని కార్యకర్తలందరికీ అభినందనలు” అని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిన నాయకులు



**గంగాధర, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది. గంగాధర మండలం మధురానగర్ మాజీ సర్పంచ్ వేముల లావణ్య- అంజి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడెం మల్లారెడ్డి, గంగాధర వేణు, తూము రవి ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యకర్తల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తాము. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటాం. చొప్పదండి నియోజకవర్గం లో పార్టీ లోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి. ఇక్కడ కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్,జాగిరపు శ్రీనివాసరెడ్డి,అట్లా శేఖర్ రెడ్డి,తోట సంధ్య, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్,నాయకులు దాతు అంజి, పెంచాల చందు, పెరుక గవాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## చొప్పదండిలోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, నవంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం ఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ( శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులుసంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.చొప్పదండి నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తాము.తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశాము.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్,రుద్ర మల్లేషం, పెంచాల చందు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్యా, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోద్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,మేర్జ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్యూబా కమ్యూనిస్టు యోధులు ఫిడెల్ కాస్ట్రో ఎనిమిదవ వర్ధంతి



**కాప్రా, నవంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో పార్టీ జిల్లా ఆఫీసు కమలానగర్ లో 25 11 2024 ఉదయం 11:30 గంటలకు ప్రముఖ కమ్యూనిస్టు యోధులు ఫిడెల్ కాస్ట్రో ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. పార్టీ నాయకులు జి వెంకటేశ్వరరావు ఫిడెల్ కాస్ట్రో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఫిడెల్ కాస్ట్రో క్యూబా విప్లవంలో నాయకత్వం వహించి అమెరికా సామ్రాజ్యవాద కీలుబొమ్మ బటిస్టా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి విజయం సాధించారని అన్నారు. తర్వాత కాలంలో సోషలిస్టు విధానాలు అమలుపరిచి భూములను జాతీయం చేయటం, అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆస్తులను జాతీయం చేయడం ద్వారా ప్రజలకు హక్కులు సాధించి పెట్టారని చెప్పారు. తర్వాత కాలంలో అమెరికా సామ్రాజ్యవాదం పెట్టిన ఆంక్షలు నేటికీ వారిని పట్టిపీడిస్తున్నప్పటికీ, ఐక్యంగా ప్రజలను నిలిపి అందరికీ విద్యా వైద్యం ఉపాధి సౌకర్యాలు సమకూర్చడమే కాకుండా ప్రపంచంలోనే ఉత్తమమైన డాక్టర్లను సృష్టించటంతో పాటు ప్రపంచానికి అవసరమైన వైద్య సేవలను అందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. ఫిడెల్ కాస్ట్రో పై 630 సార్లకు పైగా అమెరికా సామ్రాజ్యవాదం సిఐఏ ద్వారా హత్య చేయటానికి ప్రయత్నించారు. అయినా అజేయంగా నిలిచారన్నారు. అలీన ఉద్యమంలో ప్రభుత్వ పాత్ర పోషించారని చెప్పారు. వెంకటేశ్వరరావు, కోమటి రవి ఫిడెల్ కాస్ట్రో ప్రపంచానికి గొప్ప నాయకుడిగా ఎదిగారని చెప్పారు. అనంతరం హాజరైన సభ్యులందరూ ఫిడెల్ కాస్ట్రో చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, శ్రీమన్నారాయణ, కోమటి రవి, యాదగిరి రావు, గౌసియా, జి శివరామకృష్ణ, శోభ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యు న్యూస్):** మంచిర్యాల జిల్లాలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలంలోని చెరువు ఎఫ్. టి. సి., బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మల్లేశం తమ గ్రామానికి మిషన్ భగీరథ నీటి కొరకు పైప్ లైన్లు, నల్ల కనెక్షన్లు ఇచ్చారని, నీటిని అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసి పేట మండలం గుల్లాపహాడ్ గ్రామానికి చెందిన కుంరం విజయలక్ష్మి తాను 2018లో ముత్యంపల్లి అంగన్వాడి కేంద్రం-1 కొరకు జరిగిన నియామకాలలో ఎంపిక అయ్యానని, ఈ విషయమై విచారణ జరిపి తనకు నియామక పత్రం ఇప్పిం చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాలకి చెందిన మొహమ్మద్ యూసఫ్ హుస్సేన్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మినీ డిస్నీల్యాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన వేల్పుల లింగక్క తనకు గ్రామ శివారులో భూమి ఉందని తనకు పంట రుణం, రైతుబంధు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలో గర్మిళ్ల ప్రాంతానికి చెందిన బైరి భానుమతి తనకు గల భూమికి సంబంధించి నూతన పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**పరకాల, నవంబర్ 25 (పిసిడబ్ల్యు న్యూస్):**పరకాల మండలం పోచారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ పెండ్లి బాపురెడ్డి తల్లి పెండ్లి శాంతమ్మ కొద్దిరోజుల క్రితం మృతిచెందడంతో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో..బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవన్ని విజయవంతం చేయాలి

**● ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి**




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యు న్యూస్):** తిమ్మాపూర్: మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం రూపొందించి దేశ ప్రజలకు అంకితమించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26(మంగళవారం)న రాజ్యాంగ దినోత్సవన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికిగాను మండలంలోని సీనియర్ అంబేద్కర్ లిస్టులు, మేధావులు,అంబేద్కర్ సంఘల గ్రామ శాఖ అధ్యక్షులు,సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని, మన దేశానికి లిఖితపూర్వక రాజ్యాంగం రాయాలని, డాక్టర్ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చి నప్పటికీ ఎవరూ ముందుకు రాలేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుకు వచ్చారని, భారత రాజ్యాంగ రచన సంఘం చైర్మన్ గా 1947 ఆగస్టు 29న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నియమించబడ్డారని అన్నారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రాసి ఈ దేశానికి అంద జేశారని,దాంతో మనము సర్వసత్తాక, సామ్యవాద, సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని మనం నిర్మించుకున్నామన్నారు.దీంతో 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, దాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఒక కొన్ని రోజులుగా రాష్ట్రంలో జాతీయ జెండా వేడుకల్లో కొంతమంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని పెట్టడం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని, ప్రజల్లో చైతన్యం చేయుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ప్రతి ఇంటికి రాజ్యాంగం పీఠికను ప్రభుత్వం అందజేయాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

## జమీయత్ ఉలమా ముస్లిం సమాజం కోసం ఎన్నో పనులు చేపడుతూనే ఉన్నారు...

**● జమీయత్ ఉలమా రాష్ట్ర కార్యదర్శి పీర్ ఖలీల్ అహ్మద్ సాబీర్ వెల్లడి..**



**కరీంనగర్ జిల్లా, నవంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):** భారతదేశంలో ముస్లిం సమాజం కోసం ఎన్నో కార్యక్రమంలో చేపడుతున్న జమాతే ఉలేమా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పీర్ ఖలీద్ అహ్మద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం ప్రజల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుని వెళుతూ ఎన్నో సమస్యల పరిష్కారం కొరకు రాత్రి పగలు కృషి చేస్తున్న జమాతే ఉలేమా గుర్తింపు పొందింది అలాంటి జమాతే ఉలేమా వర్షాకాలంలో ఎవరు ఎక్కడ ఇబ్బందులు పడిన కూడా అక్కడికి చేరి వారికి తోచిన సహాయం చేస్తున్న జమాతే ఉలేమా అలాంటి జమాతే ఉలేమా ముస్లిం ప్రజల సంక్షేమం కొరకు వారికి అన్ని రకాల సహాయం చేస్తూ ముస్లిం ప్రజల గుర్తింపు పొందిన సమస్త ఎవరైనా ఏదైనా కష్టాలలో ఉన్నప్పుడు జమాతే ఉలేమా వారికి తెలియజేసినచో వారు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ వారికి తోచిన సహాయం అందించేవారు జమాతే ఉలేమా గ్రామీణ ప్రాంతాలతో పాటు మండలాలు డివిజన్లో జిల్లా స్థాయిలలో కొన్ని లక్షల మందితో జమాతే ఉలేమా సంస్థ నడుస్తుంది దీనికి ఒక గుర్తింపు ఉంది అలాంటి జమాతే ఉలేమా ద్వారా ఎన్నో పనులు అవుతున్నాయి ముస్లిం ప్రజలకు సంబంధించిన ఏదైనా సమస్యలు ఆ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రి మంత్రులు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తున్న సమస్త జమాతే ఉలేమా అని తెలంగాణ రాష్ట్ర జమాతే ఉలేమ రాష్ట్ర కార్యదర్శి పీర్ ఖలీల్ అహ్మద్ సాబీర్ తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడే వారే అసలైన నాయకులు

**● వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్**




**మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 25 (పీసీడబ్ల్యు న్యూస్):** జర్నలిస్టుల సమస్యల సాధనకై నిత్యం పోరాడే వారే అసలైన నాయకులని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్ అన్నారు.సోమవారం మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల జిల్లా కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా యూనియన్ సంఘం సమావేశం ను అయోధ్య రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డబ్ల్యు జె ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా మా సంఘం పని చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి,ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్నారని, వార్తలు రాసిన వారిపై దాడులు తప్పడం లేదని ఆవే ఆవేదన వ్యక్తం చేశారు.నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా నేడు పత్రికలు నిలబడతున్నాయని అన్నారు.చిన్న పెద్ద తారతమ్యం లేకుండా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సేవా కార్యక్రమాలలో సరైన స్థానం కల్పించాలని కోరారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నూతన కార్యవర్గమును తాత్కాలికంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా నాయిని ఇంద్రారెడ్డి, కో కన్వీనర్లుగా జంగిలి మధు, ఆకుల రమేష్ ,సంకపల్లి సుమన్ రెడ్డి, అంబాల కుమార్ ,ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని జిల్లాలో ఇప్పటికే డబ్ల్యు జే ఐ యూనియన్ కు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కావడం జరిగిందని, జిల్లాలోని 18 మండలాలో విస్తృతంగా పర్యటించి,సంఘం విస్తరణకు జిల్లా వ్యాప్తంగా పర్యటన చేస్తామని తెలిపారు. సంఘంలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తూ, కలుపుకొని జర్నలిస్టు సమస్యల సాధనకై పాటుపడతామని హామీ ఇచ్చారు.సంఘం బలపడేందుకు మరింత బాధ్యత లను కట్ట బెట్టిన రాష్ట్ర నాయకత్వంనకు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్, శివరామకృష్ణ, శ్రీను, ప్రకాష్ రెడ్డి,కొమరవెల్లి శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'ప్లాస్టిక్ ఫ్రీ డే' కార్యక్రమం




**కరీంనగర్ టౌన్, నవంబర్ 25(పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'ప్లాస్టిక్ ఫ్రీ డే' కార్యక్రమం నిర్వహించారు. 'ప్లాస్టిక్ ఫ్రీ డే' కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ బొటనీ - ఎకో క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో విద్యార్థినులు అన్ని రకాల ప్లాస్టిక్ బ్యాగ్స్, గ్లాసెస్, కవర్లు సేకరించి, పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.మనోజ్ కుమార్, లెక్చరర్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మంచికి మారుపేరు మారిపెల్లి

**● జంట పుట్టినరోజు పండుగకు జరిపిన అభివృద్ధి కార్యక్రమాలు చూడు ● ఇద్దరి తల్లిదండ్రులు చేసిన పూజాఫలమే ఈ కార్యక్రమానికి పునాది రాళ్లు**



**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 25, (పీసీడబ్ల్యు న్యూస్):** మరుజన్మ ఉన్నదో లేదో తెలియదు గాని ఈ పుణ్య దంపతులు చేసిన సేవా కార్యక్రమం మారి పెల్లి స్వాతి గోపి కి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుడు ఆశీర్వదించాడు. ఏడడుగులు తనతో నడిచిన గోపి భార్య పుట్టినరోజుకు తీపి గుర్తుగా మిగిలాలని వెలకట్టలేని సంపదతో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 25 వేల రూపాయలు చేసే బోరు బావికి మోటార్ అందజేశారు. ఇక్కడ 25 వేల రూపాయలు కాదు 25 వేల విద్యార్థుల గొంతుక తడి ఆరకుండా పాల లాంటి నీళ్లను అందించడం మహా గొప్ప కార్యక్రమం. అవేవారికి శతకోటి దీవెనలు. అనంతరం పాలకేంద్రం వద్ద ఉన్నసేవ నివాస్ లోని పిల్లలకి మధ్యాహ్న భోజనాన్ని వారు ఊహించని రుచికరమైన భోజనాన్ని అందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని పెద్దలందరూ స్వాతి గోపిని ఆశీర్వదించారు. తలలో నాలుకల ఉండే తన భర్త తన వెంట ఉండగా అన్ని రోజులు పండుగ రోజులే అంటున్నారు స్వాతి గోపికలు. వారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనము ఆశీర్వదిద్దాం.

## రాష్ట్ర సంస్కృతిక సారథి చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెన్నెల గద్దర్

**- శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శ్రీనివాస్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 25,(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సారథి చైర్మన్ గా మాదాపూర్ లోని ఆర్ట్స్, గ్యాలరీలోని తన కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించిన వెన్నెల గద్దర్ కు హార్దిక శుభాకాంక్షలు, తెలియ జేస్తున్న డాక్టర్,, గడ్డం శ్రీనివాస్ పీసీసీ రాష్ట్ర నాయకులు.

## కెటీఆర్‌తో నిరసనలో పాల్గొన్న పెద్ది దంపతులు



**నర్సంపేట, నవంబర్ 25(పీసీడబ్ల్యు న్యూస్):** మానుకోట లో కెటిఆర్ మహాధర్నా సభలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పైన కొనసాగిస్తున్న దండ కారుణ్యానికి వ్యతిరేకిస్తూ,వారి హక్కులకై పోరాటం చేస్తున్నా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మెడలో కండువా వేసి మానుకోట మహాధర్నాలో పాల్గొన పెద్ది దంపతులు కెటీఆర్తో పాటు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు జీవనభృతి ప్రభుత్వం కల్పించాలి




**బయ్యారం,నవంబర్ 25 (పిసిడబ్ల్యు న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతి కింద వ్యవసాయ కూలీలకు 12000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్ ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ (ప్రజాపందా)మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా వ్యవసాయ కూలీలకు జీవన భృతికి ఏడాదికి 12000 ఇస్తానని హామీ ఇచ్చి 10 నెలలు గడుస్తున్న నేటికీ అమలు చేయడం లేదని అన్నారు. దేశంలో 60 శాతం మంది వ్యవసాయ కార్మికులు వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారని ఇందులో 85 శాతం మంది చిన్న సన్నకారు రైతులు ఉన్నారని మొత్తం రైతులలో 50% పైగా వ్యవసాయ కూలిలే ఉన్నారని అన్నారు. వీరికి ఏడాది పొడుగునా వ్యవసాయంలో పని దొరకడం లేదన్నారు. పని దొరికిన దినాల్లో తక్కువ ఆదాయం వస్తుందని వీరికి విద్యా, వైద్యం లేక తల దాచుకోవడానికి గూడు లేక జంతువుల మాదిరిగా బతుకుతున్నారని అన్నారు.పౌష్టికాహారం లేక పుట్టిన పిల్లలు తగినంత బరువు లేక శరీరంలో కావాల్సినంత రక్తం లేని 55% మహిళల్లో వ్యవసాయ కూలీలు మహిళలే అత్యధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. పని దొరకక పిల్లలు వదిలేసి పట్టణాలకు వలస పోయి అడ్డ కూలీలుగా చాకిరి చేసి బుక్కెడు మెతుకులు కోసం పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు . వీరికి కనీసం రక్షణ కల్పించే చట్టాలు లేక జీవిత బీమా పథకాలు లేవన్నారు. దశాబ్దాలుగా ఎన్నికలు వచ్చినప్పుడు హామీలు ఇచ్చి తదనంతరం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం,మోసం చేయడం పాలక రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారిందని అన్నారు. మార్కెట్ ధరల ప్రకారమే ఒక కుటుంబం జీవించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసుల లెక్క ప్రకారం నెలకు 26000 కావాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ లెక్కన తెలంగాణలో 60 లక్షల మంది వ్యవసాయ కూలీలు బ్రతకడానికి నెలకు 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆదాయం సమకూర్చే శక్తి మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఉందని అన్నారు. కానీ ఈ ప్రభుత్వాలు వేల, లక్షల కోట్ల ఆస్తులు కలిగిన సంపన్నులకు రుణాలు మాఫీ చేసి ఇతర రాయితీలు ఇస్తున్నారు కానీ కష్టించి పనిచేసే కూలీలకు మాత్రం ఇవ్వడానికి వీరికి చేతులు రావడంలేదని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం కై వ్యవసాయ కార్మికులు ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు పూజల లచ్చయ్య వ్యవసాయ కార్మికులు జల్లి వెంకన్న, కృష్ణ ,వెంకటరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పట్టబద్రులారా.. మీ పయనం ఎటు..?: విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్...



**కరీంనగర్, నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్, మెదక్, నిజామాబాద్ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చే మార్చిలో జరగనున్నాయి, ఎన్నడూ లేని విధంగా ఈసారి ఆశవాహులు ఈ పోటీకి ముందుకు వచ్చి, గత రెండు నెలల నుండే ప్రచారం ప్రారంభించారు, ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులని ప్రకటించకపోయినప్పటికీ, ప్రచారం జోరుగా సాగుతోంది, తన ఉద్యోగానికి రాజీనామా చేసి, ప్రజా సేవ చేస్తానని ప్రసన్న హరికృష్ణ బరిలో ఉన్నారు, అలాగే ట్రస్మ మాజీ అధ్యక్షులు శేఖర్ రావు, టి ఎల్ ఎఫ్ కోఆర్డినేటర్ పోకల నాగయ్య, కాంగ్రెస్ నుండి గత ఎంపీ ఎలక్షన్లో పోటీ చేసిన వెలిచాల, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, ఇలా చాలామంది ఆశావాహులు తమ గెలుపు ధీమాని వ్యక్తపరుస్తున్నారు, ఒక ప్రొఫెసర్ గా వేల మంది విద్యార్థులకు విద్యను బోధించి, ప్రజా సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణ , పట్టభద్రుల్లో ఇప్పటికే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు, పోకల నాగయ్య గత రెండు దశాబ్దాలుగా గురువుల సమస్యలపై పోరాడుతున్నాడు, ఆర్థికంగా బలంగా లేకపోయినా, గురువుల సమస్యల పరిష్కారం కోసం నేను సైతం అంటూ బరిలో ఉన్నారు, అంగ బలం ఆర్థిక బలం ఉన్నటువంటి ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నుండి గతంలో ఎమ్మెల్యే టికెట్ ఆశించి, ప్రచారాలు కూడా నిర్వహించి, పోటీ చేయలేకపోయారు, అప్పుడు , ఐదు సంవత్సరాలు మౌనంగా ఉండి రాజకీయాలకు దూరంగా ఉన్న నరేందర్ రెడ్డి, ఒక్కసారిగా ఎమ్మెల్సీ బరిలో ఉన్నానంటూ, కాంగ్రెస్ టికెట్ నాకే వస్తుందని ధీమాతో ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు, ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఆల్ ఫోర్స్ అధినేత ఇద్దరూ విద్యాసంస్థల యజమానులే, గురువులపైనే ఎక్కువ ఆధారపడి వీరు ప్రచారం నిర్వహిస్తున్నారు, కానీ గురువులు ఎటువైపు చూడాలి, ఇది ఇలా ఉంటే పట్టబదుల ఆలోచనలు వేరొకలా ఉన్నాయి, ఆర్థిక బలంతో మమ్మల్ని ఎవరు కొనలేరు అని,, ప్రజా సేవ చేసే వాళ్ళని ఎన్నుకుంటామని కొందరు, మా సార్ ని గెలిపించుకుంటామని కొందరు, గెలుపు ఎవరిది అనేది విశ్లేషణ చేయడం కష్టమైనప్పటికీ, మా కోసం కష్టపడే, మా సమస్యలు తీర్చే, ఎల్లప్పుడూ మాకు అందుబాటులో , ప్రజల్లో ఉండే నాయకున్ని విద్యావంతున్ని ఎన్నుకుంటామని, సమయం కూడా ఇవ్వని, వ్యాపారస్తులు, కోట్లకు పడగెత్తిన వాళ్ళని, మేమెందుకు ఎన్నుకుంటామని పట్టభద్రుల ఆలోచన, ఏది ఏమైనా నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టబదులందరూ ఆలోచించి, ఆశావాహుల్లో ఎవరైతే మీకు న్యాయం చేస్తారో, ముఖ్యంగా గురువుల సమస్యలు తీరుస్తారో, వారి వైపే పయనం కనిపిస్తుంది, ఆవేశానికి పోకుండా, అభిమానంతో కాకుండా, అండగా ఉండే విద్యావంతుల్ని ఎన్నుకోవాలని విద్యావంతుల అభిప్రాయం..

# ప్రభుత్వం కొనుగోలుకు నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**నర్సంపేట నవంబర్ 25,(పీసీడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, శాఖమూరి హరిబాబు, మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ భోగ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి ఖానాపూర్ క్లస్టర్ టి. ఆశా దీప్, వరి కొనుగోలు కేంద్రాలు హరిత మిత్ర రైతు సంఘం, ఖానాపూర్ , పాకాల రైతు మిత్ర సంఘం, పెద్దమ్మ గడ్డలను సందర్శించడం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో రైతుల పోసిన వరి ధాన్యమును చూసి క్రింది విధంగా రైతులకు సూచించడం జరిగింది. వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయుటకు పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు మట్టి పెల్లలు , రాళ్లు మొదలగునవి 1% కన్న తక్కువ ,చెత్త, ఇతర ధాన్యపు గింజలు 1% కన్నా తక్కువ,చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5% కన్న తక్కువ,పరిపక్వం కాని ముడుచుకుపోయిన ధాన్యం 3% కన్నా తక్కువ, తక్కువ రకముల మిశ్రమం 6% కన్నా తక్కువ, తేమ శాతం 17% కన్నా తక్కువ ఉండే విధంగా చూసుకుని, శుభ్రపరిచిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే మాత్రమే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ జారీ చేస్తారు. కావున రైతు సోదరులందరూ పై అంశాలను పాటించవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి వీరమనేని సాగర్, రైతులు ముఖేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం..

• ఎమ్మార్పీఎస్ గన్నేరువరం మండల ఇన్చార్జి కనకం అంజిబాబు మాదిగ



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మార్పీఎస్ గన్నేరువరం మండల ఇన్చార్జి కనకం అంజిబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ ను ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించుకోవచ్చని తీర్పు విలువరించిన అరగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా వర్గీకరణ అమలు చేస్తానని, మాదిగలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి,మాలలకు తలొగ్గి....మాదిగలకు ద్రోహం చేస్తూ ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా మాదిగలకు మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ అవకాశాలను తీవ్రమైన అన్యాయం జరుగుతుంది.కావున రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావలసిందిగా. "మందకృష్ణ మాదిగ "ఆదేశాల మేరకు. గన్నేరువరం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక తేదీ ఈ నెల 27 వ తేదీన మండలకేంద్రం గన్నేరువరం శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో గన్నేరువరం మండలంలోని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని మండల సమావేశాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు. గుండ్రెడ్డి రాజుమాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాతంగి అనిల్ మాదిగ,రేపాక బాబు మాదిగ, కల్లెపల్లి కొమురయ్య మాదిగ,కుమ్మరి పావులు మాదిగ,జేరిపోతుల మహేందర్ మాదిగ,మామిడిపల్లి అంజయ్య మాదిగ,రేపాక రాజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రిలో అర్హత లేని వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

• డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ప్రైవేట్ ఆస్పత్రిలో అర్హత లేని వారు వైద్య చికిత్స అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులపై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పలిమేల సత్పతి గారికి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో అర్హత లేని వైద్యులు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెలకొల్పి వైద్యులుగా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ వివిధ రకాల రక్తపరీక్షలు సిటీ స్కాన్ ఎమ్మారై స్కాన్లు చేయిస్తూ ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్న ఆసుపత్రి అర్హత లేని వైద్యులను గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యాధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ 2019 తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రూల్స్ 2013 టి ఎం పి ఆర్ యాక్ట్ 1968 ప్రకారం అర్హత లేకుండా క్లినిక్లు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ కౌన్సిల్ స్పష్టం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఎన్ఎంసి 2013 2019 లో సెక్షన్ 34 రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ కాకుండా మరెవరు మెడిసిన్ ప్రాక్టీస్ చేయడం నిషేధం నిబంధనలు ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష ఐదు లక్షల వరకు జరి మన విధించాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయని ఆయన గుర్తు చేశారు. కానీ ఆ నిబంధనకు విరుద్ధంగా డబ్బులు వ్యాపార దృక్పథంతో అర్హత లేని వైద్యులు ఆస్పత్రులు నెలకొల్పి భృణ హత్యలు వివిధ స్కాన్లు పేరుతో లక్షల్లో దోపిడీ చేస్తున్నా కానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే జిల్లా వైద్యాధికారులు నిజనిర్ధారణ కమిటీ పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తే ఇలాంటి సంఘటనలను అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఇప్పటికైనా నిజం నిర్ధారణ కమిటీ పెట్టి నిబంధనలను పాటించని ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేని ఆస్పత్రులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, డిఆర్ఓకు వినతి

• సమస్యలు పరిష్కరిస్తాం కలెక్టర్ గౌతమ్ • ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షుడు కె వెంకట్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 25,(పిసిడబ్ల్యూ న్యూస్):**అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్, డి ఆర్ ఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చింది, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం తాగదన్నారు,పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని, 33 జిల్లాలో వికలాంగుల శాఖలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని ప్రైవేట్ పరిశ్రమలలో నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి అవకాశలు కల్పించాలని తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లాలోని వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేస్తామని డి ఆర్ ఓ, హరి ప్రియ,జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, కోశాధికారి మల్లేష్,ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, బాలయ్య, షైన్ బేగం, శివ,రమేష్, ఆదర్శ్, గంగారెడ్డి,చంద్రయ్య,కోటయ్య బ్రమ్మయ్య, నిరాజా రెడ్డి, రాజారావు.తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ మహేశ్ గౌడ్‌ని కలిసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాదులోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థితుల పై చర్చించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.నర్సంపేట అభివృద్ధి గురించి పలు విషయాలు మాట్లాడారని తెలిపారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పర్యటన

### మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నేడు మంగళవారం పర్యటిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మండల పరిధిలోని చొక్కారావుపల్లి గ్రామంలో పంచాయితీ రాజ్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు గుండ్లపల్లి స్టేజి వద్ద పలు అభివృద్ధి పనులకు నాయకులతో కలిసి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

# గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులు అందజేసిన మూల మధుకర్ రెడ్డి



**బయ్యారం,నవంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):**బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు గా కలిగి ఉండి 59 సంవత్సరాల లోపు చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద 50,000/-రూపాయల నగదును బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కొత్తగూడెం గ్రామపంచాయతీ కేదాస్ ప్రసాద్ తండ్రి యాకయ్య కి సొసైటీ ఆవరణలో అందించారు.ఈ కార్యక్రమం లో రైతులు,సంఘం సీఈఓ,సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# పాఖల్ రైతు మిత్ర ధాన్యం కొనుగోలు ప్రారంభం



**నర్సంపేట నవంబర్ 25,(పీసీడబ్ల్యూ న్యూస్):** పాఖాలా రైతుమిత్ర సంఘంవారి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, జగన్మోహరెడ్డి .పాఖాలా రైతు20:38:01సంఘం ఎంఏసిఎస్ పెద్దమ్మగడ్డ కు చెందిన ధాన్యం కొనుగోలు సెంటర్లో హరిబాబు ని సన్మానించిన సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు పాలకవర్గం.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గులాంబాబా, ఉపాధ్యక్షుడు బిక్షంరెడ్డి, కోశాధికారి దేవులపల్లి నర్సింహారావు, మందలపు శ్రీనివాసరావు, వల్లెపు శ్రీను, మధుసూదనరెడ్డి, వీరాస్వామి, యాదగిరి, లింగారెడ్డి, లక్షనర్సింహారెడ్డి, కొమురయ్య, వెంకటరెడ్డి, వాసుదేవారెడ్డి,శ్రీను,కోటేశ్వర్, కృష్ణారావు, సత్తిరెడ్డి,సంజీవరెడ్డి, సోమయ్య, రైతులు, హమాలీలు సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం పుస్తకావిష్కరణ సభ

### ముఖ్య అతిథి జస్టిస్ వంగాల ఈశ్వరయ్య (రిటైర్డ్ )



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 25,(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాంతర బుక్ హౌస్, అల్ ఇండియా అంబేత్కర్ యువజన సంఘం, జ్ఞాన ప్రచారసభ,పంచాశిలా ఏడుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎఫ్ టి సి సి ఐ, సురానా ఆడిటోరియం, లక్డికాపూల్, హైదరాబాద్ లో భారత రాజ్యాంగం75 వసంతల సందర్భంగా భారత రాజ్యాంగం (తెలుగు)పుస్తకావిష్కరణ సభకు ఎస్ వరుణ్ కుమార్ (సమాంతర) సభ అధ్యక్షలో రాజ్యాంగం పుస్తకవిష్కరణ ఆదివారం సాయంత్రం జరిగినది, అనంతరం సామజిక విశ్లేషకులు ఈ విదంగా సభలో మాట్లాడారు,శ్రీకాంత్ చింతల (న్యాయవాది)రాజ్యాంగం తెలుగు లో తీసుకు రావడం సమంతరకు సమంతర పోటీ అని చెప్పుతూ రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు డాక్టర్ అంబేత్కర్ తన స్పీచ్ లో మనం అంతరుద్ధంలోకి లోకి పోతున్నాం అన్నారు,ప్రొ,,కంచె ఐలయ్య, (బహుజన మేధావి) రచయిత, మాట్లాడుతు రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నది, పార్లమెంట్ ఎన్నికల ముందు బీజేపీ 400 ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగం మారుస్తాం అని అన్నారు,ఈ దేశనికి ఒక దేవాలయం కావాలి అందులో బాల అంబేత్కర్ విగ్రహం పెట్టి ప్రతి రోజు భారత రాజ్యాంగ పీఠిక తో ప్రార్థన చేయాలి అన్నారు, స్వాతంత్ర పోరాటం సమయం లో అంటరాని తనంతో అంబేత్కర్ ఇంగ్లాండ్ పోయి అందరికన్నా ఎక్కువ చదువుకొని తెగిగి ఇండియకు వచ్చాడు అంబేత్కర్ తప్ప మిగితా పెద్ద కులాలు వారులేరు, రాజ్యాంగం రాసే సమయానికి దేశం చుట్టు ముస్లిం దేశాలు ఉన్నవి వాటి నుండి కాపాడుతు భారత రాజ్యాంగాన్ని రచించాడు, బుద్ధుని తర్వాత అంబేత్కర్ మాత్రమే అంతటి జ్ఞానం ఉన్నది కాబట్టి రాజ్యాంగాన్ని రాచించ గలిగాడు,రాజ్యాంగం వచ్చిన తర్వాతనే ఆలోచన శక్తి వచ్చింది,దేశంలో జె,బి,రాజు ఆధ్వర్యంలో బి సి మేయర్ సహాయంతో హైదరాబాద్ ట్యాంక్ బ్యాండ్ పై అంబేత్కర్ విగ్రహం పెట్టారు,అలాగే గద్దర్ కు కూడ అరు నెలల్లో విగ్రహం పెట్టాం,నేను బీసీ లకు ఒకటే చెప్పుతున్న అంబేత్కర్ విగ్రహం దగ్గర దండం పెట్టుకొండి చేసిన పాపాలు ఉంటే పోతాయి అన్నారు.సయ్యద్ మాక్స్ ద్, (బాంసేఫ్ కార్యదర్శి) మాట్లాడుతు భారత రాజ్యాంగం అంటే మను ధర్మానికి మరణం లాంటిది కులాలు పోయి అందరం కలిసి ఉంటేనే రాజ్యాంగానికి గౌరవం దాదా సాహెబ్ కాన్సిరాం చెప్పినట్టు అంబేత్కర్ తయారు చేసిన రైలులో మనుషులకు బదులు దయ్యాలు ఎక్కి కూర్చున్నాయి అన్నారు, అంటే 60% ఉన్నవాళ్లు పార్లమెంట్ బయట ఉన్నారు 40% ఉన్నా వాళ్ళు పార్లమెంట్ లోపల ఉన్నారుఅని అన్నారు.జివి సూర్య కిరణ్ (గద్దర్ ఫౌండషన్)మాట్లాడుతు భారత రాజ్యాంగం అంటే ఏడు తరాల జ్ఞానం అని మా నాన్న గద్దర్ అన్నారు అని అన్నారు.డాక్టర్,, విశారదన్ (ధర్మ సమాజ్ పార్టీ)మాట్లాడుతు భారత రాజ్యాంగాన్ని తెలుగులో తీసుకు వచ్చిన వరుణ్ కు అభినందలు అంటు భారత రాజ్యాంగం పై చర్చ ఉన్నట్టు ఏ దేశంలో లేదు, అంబేత్కర్ అంటాడు రాజ్యాంగ ప్రియాంబుల్ అంటే ఒక హృదయం లాంటిది అని,భారత రాజ్యాంగం మార్చాలి అనే వాళ్ళు కరెక్ట్ గా ఉన్నారు, కానీ భారత రాజ్యాంగం న్ని రక్షించే పనిలో మనం లేము, బీసీ, ఎస్సి, ఎస్టీ సమాజం పిచ్చి ఆసుపత్రిలా ఉన్నది, అంటు ని పిల్లలను ఎలా చూస్తావో సమాజాన్ని కూడ అలా చూడాలి అని అంటు నేను మూడవ పాదయాత్ర జనవరి 5 నుండి 15000 కిలో మీటర్లు పాదయాత్రలో 15000 ల భారత రాజ్యాంగం పుస్తకలను ప్రజలకు అందించాలి దానికి మీ అందరి సహాయం కావాలి అని అన్నారు.పి ఎస్ ఎన్ మూర్తి (మాజీ డైరెక్టర్ ఆధార్) మాట్లాడుతు రెండు తెలుగు రాష్టాల్లో అంబేత్కర్ రాజ్యాంగం 1000 పుస్తకలని ప్రజలకు బహుమతిగా ఇస్తాను రక్త పాత రహితంగా రాజ్యాంగం లో రెండు భాగాలు ఉంటాయి అని అన్నారు.గుడిగండ్ల లక్మి నారాయణ (రాజ్యాంగం తెలుగు రచయిత)మాట్లాడుతు నేను పెద్ద రచయితను కాను కానీ ఒక ధర్మం కోసం పని చేశాను అదే బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం తెలుగులో రాయడం 90% శాతం ఉన్న నా బహుజనులకు ఇంగ్లిష్ లో రాజ్యాంగం అర్ధం కావడం లేదు కాబట్టి నేను తెలుగులో అందించాను దయచేసి ఈ మన గ్రంధన్ని అందరు చదవాలి అని అన్నారు.జస్టిస్ వంగాల ఈశ్వరయ్య(రిటైర్డ్)రాజ్యాంగం పుస్తక ఆవిష్కరణ ముఖ్యధితి మాట్లాడుతు భారత రాజ్యాంగమే మన ధర్మం అన్నారు, అంబేత్కర్ చెప్పినట్టు అందరు చదుకోవాలి అప్పుడే భారత రాజ్యాంగం అమలఔతుంది, రాజ్యాధికారం అనే కి మనుకు దక్కుతుంది, సోషల్ స్టేటస్ తోనే కులం పోతది, 75 సం రాజ్యాంగం కొంత మంది చేతుల్లో ఉన్నది,ఇంక్కా బాలకార్మిక,అంటరాని తనం,పాలేరు వ్యవస్థ పోయిందా అంటే పోలేదు కేవలం చదువులేదు కనుక,చుడండి కోటి దిపోత్సవంలో జరుగు చున్నది అందులో ఉన్నది అంత బహుజనులే ఒక్కరు కూడ ఓసి లు ఉండరు చదువుకున్నారు, కాబట్టి చదువు ముఖ్యంఅని అన్నారు, ఇంతటి మహాతర కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన జ్ఞాన ప్రచార సభ ఫౌండర్ నల్ల బాబు ను స్టేజి పైన పెద్దలు స్టేజి ముందు ఉన్న అతిదులు అందరు అభినందించారు.

# రాజ్యాంగం - భారత ప్రజాస్వామ్యం

**పరకాల, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజాస్వామ్యం అనేది ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం వంటి మౌలిక విలువలపై ఆధారపడి ఉంటుంది. ఈ విలువలను పరిరక్షించడం, ప్రజాస్వామ్య వ్యవస్థను విజయవంతంగా నిర్వహించడం రాజ్యాంగం యొక్క ప్రధాన బాధ్యత అని న్యాయవాది యగ్గడి సుందర్ రామ్ ఒక ప్రకటనలో అన్నారు. రాజ్యాంగం అనేది ప్రతి ప్రజాస్వామ్య దేశానికి కేవలం చట్టపరమైన పటకం మాత్రమే కాదు, అది ఆ దేశ ప్రజల హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం వంటి మౌలిక విలువలను పరిరక్షించే పటిష్ఠమైన కవచం. ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం పాత్ర అసాధారణమైనది. బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొందిన అనంతరం, భారతదేశం సమగ్రతను, స్వేచ్ఛను, సమానత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం ప్రజల హక్కుల రక్షణలో దశలవారీగా మార్గదర్శకంగా నిలిచింది. ప్రపంచంలో అన్ని దేశాల కన్న ఎక్కువగా పరాయి పాలనకు గురైన భారతదేశంలోని ప్రజలు ఎన్నో అసమానతలకు గురయ్యారు. ముఖ్యంగా ఏ దేశంలో లేని కుల సమాజాన్ని నిర్మించి సుమారు 2500 ఏండ్లు ప్రజల మధ్య అసమానతలను సృష్టించి పాలన కొనసాగించారు. ప్రపంచంలో ఎక్కడ లేనంత అసమానతలు కలిగిన భారత ప్రజలకు బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం పొందిన తర్వాత రాజ్యాంగం రచించి తద్వారా సమసమాజం నిర్మించడం పెద్ద సవాలుగా నిలించింది. అలాంటి సాహసోపేతమైన రాజ్యాంగ రచనకు నాయకత్వం వహించి సకల అసమానతలను రూపొందించే రాజ్యాంగం అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతదేశంలోని ప్రజలు నేటికీ జేజేలు పలుకుతున్నారు. రాజ్యాంగం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభంగా పనిచేస్తూ, ప్రభుత్వ నిర్మాణానికి విధి విధానాలకు స్పష్టమైన హద్దులను నిర్ణయిస్తుంది. మౌలిక హక్కులు, ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలను ఇది ప్రజలకు హామీగా ఇస్తుంది. ఇది కేవలం చట్టపరమైన నియమావళిగా కాకుండా, ప్రజల ఆకాంక్షలను, ఆశయాలను ప్రతిబింబించే ఒక మార్గదర్శిగా కూడా నిలుస్తుంది. భారత రాజ్యాంగం ఐదు ప్రధాన పాయలపై ప్రజాస్వామ్యాన్ని దృఢంగా నిలబెట్టింది 1 మౌలిక హక్కుల రక్షణ: భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం, జీవించే హక్కులను హామీగా ఇస్తుంది. ఇవి ప్రజాస్వామ్యానికి బలమైన భద్రతగా నిలుస్తాయి. 2. ప్రభుత్వాల హద్దుల నిర్ణయం: శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల మధ్య శక్తుల విభజన ద్వారా, అధికారం దుర్వినియోగం కాకుండా సమతుల్యతను కాపాడుతుంది. 3. న్యాయపాలన గరిష్ఠత: రాజ్యాంగం న్యాయవ్యవస్థకు ప్రజల హక్కులను రక్షించే అత్యున్నత బాధ్యతను అప్పగించింది. 4. ఎన్నికల పారదర్శకత: ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పనిచేయడానికి రాజ్యాంగం గట్టి పునాదులు ఏర్పరచింది, ప్రజాస్వామ్య విధానం నిష్పక్షపాతంగా ఉంటుంది. 5. ఐక్యత మరియు సమన్వయం: భిన్నమైన భాషలు, మతాలు, సంస్కృతులతో కూడిన భారతదేశంలో సమానత్వాన్ని, ఐక్యతను కాపాడటానికి రాజ్యాంగం ప్రాథమికమైన పాత్ర పోషిస్తుంది. భారత రాజ్యాంగం మానవ హక్కులను కేవలం హామీగా ఇవ్వడమే కాదు, వాటిని పటిష్ఠంగా అమలు చేయడానికి మార్గదర్శకాలను అందించింది. మౌలిక విధాన సూత్రాలు సామాజిక మరియు ఆర్థిక సమానత్వాన్ని పెంపొందించడానికి మార్గం చూపుతాయి. ప్రస్తుతం కూడా రాజ్యాంగం అందించే సంస్కరణలు ప్రజాస్వామ్యాన్ని సజీవంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని రక్షిస్తూ, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా పాలన వ్యవస్థను సమతులంగా ఉంచుతుంది.



**రాజ్యాంగం పరిరక్షణలో నేటి సవాళ్లు...** నేటి కాలంలో రాజ్యాంగ విలువలు తరచుగా విస్మరించబడుతున్నా యి. ప్రజల హక్కులను నిర్లక్ష్యం చేయడం, వివక్ష, మైనార్టీ హక్కుల దురలవాట్లు ప్రజాస్వామ్యంపై బలహీన ప్రభావం చూపిస్తున్నాయి. మణిపూర్ వంటి ఉదాహరణలు పాలకుల చేత రాజ్యాంగానికి హాని జరుగుతున్న పరిస్థితులను బహిర్గతపరుస్తున్నాయి. దేశ ప్రజల రక్షణ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం చూడడం కోసం అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించుకొని ముందుకు సాగాల్సిన అవసరముంది. అందుకు భిన్నంగా గత 75 ఏండ్లుగా దేశాన్ని పాలిస్తున్న పాలకులు అట్టడుగు వర్గాల వారి అభివృద్ధిని మరచి, ప్రజలను అణచివేసే పోటా, ఉపా లాంటి చట్టాలను తీసుకొచ్చి ప్రజలను అత్యంత దారుణంగా అణచివేస్తూ శిక్షిస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న సాయిబాబా లాంటి వాళ్ళను అక్రమంగా జైల్లో బంధించడం లాంటివి ఎన్నో జరుగుతున్నాయి. బలహీనులు, మహిళలపై అఘయిత్యాలకు పాల్పడుతూ బహిరంగంగా హత్యాచారాలు చేస్తున్నారు. ప్రజల మధ్య సామరస్యాన్ని సృష్టించాల్సిన పాలకులు కుట్ర పూరితంగా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారు. అణగారిన వర్గాల వారిని, మైనార్టీలను, ఆదివాసీలను, అన్ని రకాలుగా అణచివేస్తూ రాజ్యాంగ విలువలకు రాజ్యమే తూట్లు పొడుస్తోంది. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజలను మరింత అణచివెస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే ప్రజాస్వామ్య రక్షణకు జరుగుతుందని అర్థం చేసుకోవాలి. అందుకు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, మీడియా, పౌర సమాజం రాజ్యాంగ విలువల పునరుద్ధరణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది.**రాజ్యాంగం - భవిష్యత్ పథం...** రాజ్యాంగం మన ప్రజాస్వామ్యాని కి నైతికమైన, చట్టపరమైన, వ్యవస్థాగత బలాన్ని అందిస్తుంది. ఇది ప్రజల స్వేచ్ఛను కాపాడుతూ, సామాజిక మరియు ఆర్థిక వివక్షలను తొలగించడానికి మార్గదర్శిగా ఉంటుంది. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కేవలం ఒక పాలనా పద్ధతిగా కాకుండా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రణాళికగా నిలుస్తుంది. భారత రాజ్యాంగ రచనను అంబేద్కర్ 1949 నవంబర్ 26 న భారత రాజ్యానికి సమర్పించిన రోజైన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరు రాజ్యాంగానికి విధేయత ప్రకటించి, దాని విలువలను ప్రజల రోజువారీ జీవితాల్లో అమలు చేయించడం ద్వారానే ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం దక్కుతుందని న్యాయవాది యగ్గడి సుందర్ రామ్ పేర్కొన్నారు.



# కమ్యూనిటీ పోలీసింగ్

**టేకుమట్ల, నవంబర్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం లో భాగంగా టేకుమట్ల మండల ఎస్సై ప్రసాద్ ఆదేశాల మేరకు వాహన ధ్రువపత్రాలను మరియు ఇన్సూరెన్స్ ఉన్నటువంటి వాహనాలు మాత్రమే ఉపయోగంలో ఉండాలి లేదా ఫీజ్ చేయబడతాయి గ్రామంలో అనుమానాస్పదంగా ఎవరైనా కనపడితే వెంటనే 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం అందివ్వాలని మరియు గ్రామాల్లో గంజాయి గుడుంబా పెట్టేటువంటి వారు ఇస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం దొంగతనాలు జరగకుండా ప్రతి గ్రామాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో అందుబాటులోకి ఉన్నాయి కాబట్టి తగిన జాగ్రత్తలు పాటించాల్సిందిగా ప్రతి సమస్యకై సమాజంలో అనుమానాస్పదంగా నేరస్తులు అనిపిస్తే సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతూ సమాచారం అందించినటువంటి వ్యక్తుల గురించి వారి వివరాలు గోప్యంగా ఉండబడతాయి కొత్త చట్టాలపై అవగాహన కూడా కలిగి ఉండాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి కానిస్టేబుల్స్ మహేందర్ స్వప్న హెూంగార్డు రాజయ్య తో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కనువిప్పు కార్యక్రమం నిర్వహించిన బెజ్జంక్కి పోలీసులు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(పీసీడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లాబెజ్జంకి మండల కేంద్రంలో పోలీసు కళాబృందం వారిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకుండా ఉండడం, పేకాట మరియు ఇతర చెడు వ్యసనాల బారిన పడకుండా ప్రజలు ఉండాలని వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి, బాలరాజు, సంతోష్ మరియు సిద్దిపేట పోలీసు కళాబృందం పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సోషల్ వారోత్సవాలు







**నర్సంపేట, నవంబర్ 25,( పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల నందు వివిధ రాష్ట్రాల భాషలు రాజధానులు,రాష్ట్ర చిహ్నాలు సాంప్రదా యాలు, సంస్కృతులు పండుగలు, భౌగోళిక పరిస్థితులు స్థితిగతులను తెలియపరచే విధంగా సోషల్ వీక్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రాష్ట్రాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థిని విద్యార్థులు గ్రూపులుగా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఆయా రాష్ట్రాల యొక్క నృత్యాలను పండగ విశిష్టతలను ప్రతిబిమించేలా ప్రదర్శించడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రావు కార్యక్రమాన్ని ఉద్దేశించి వివరిస్తూ చిన్నతనంలోనే విద్యార్థులకు వివిధ రాష్ట్రాల గురించి అవగాహన కల్పించడం వల్ల అక్కడి ప్రజల భాష విధానాలు, శీతోష్ణ పరిస్థితులు తెలుసుకుంటారని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ రమేష్, మరియు ఉపాధ్యాయురాలు అమూల్య, స్రవంతి, లావణ్య సృజన, ముంతాజ్,లహరి,నేహా రిజ్వానా, శ్వేత ,మరియు పిఈటీ నిరోష తదితరులు పాల్గొనడం జరిగింది.

# సుందర శాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఘనంగా మహా పడిపూజ




**గంగాధర నవంబర్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఆనందగిరి సుందర ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఈరోజు సోమవారము కార్తీక మాసము ఉత్తరా నక్షత్రము సందర్భంగా స్వామివారికి విశేష పాల పంచామృత అభిషేకము మరియు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని భాష్యం శ్రీనివాస్ గురు స్వామి,జీకే గురుస్వామి మరియు గుంజి మల్లికార్జున గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించినారు. మహా పడిపూజ అనంతరము మాజీ ఎంపీపీ ఆలయ ధర్మ కర్త శ్రీరామ్ శ్వేత - మధుకర్ దంపతులు మరియు చిరంజీవి మహాలక్ష్మి చేతుల మీదుగా అల్పాహారము ప్రారంభం చేసినారు. ఈరోజు నుంచి అయ్యప్ప స్వాములకు భిక్ష( భోజనము) ప్రారంభం చేసినారు. జనవరి 15 వరకు కంటిన్యూషన్ గా ఉంటుందని చెప్పినారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకొని అల్పాహారం చేసి సంతృప్తి చెందినారు.ఇక్కడ అయ్యప్ప స్వాములు రాజిరెడ్డి, మహేష్, పనింద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

